www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 27 జనవరి 2023
5

గరుడ వాహనంపై వేంకటేశ్వరుడు

ప్రజాశక్తి - కడప అర్బన్

తిరుమల తొలిగడప దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారు శ్రీదేవి భూదేవి సమేతంగా గరుడ వాహనంపై గురువారం పురవీధుల్లో ప్రజలకు దర్శనమిచ్చారు. స్వామివారిని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన కళాకారులు స్వామివారి వాహనాల ముందు కోలాటాలు, చెక్కభజనలు, వివిధ వేషాలలో అలరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, టీటీడీ అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే సంక్షేమ ఫలాలు

- రైతు సంక్షేమానికి కృషి
- అందరి సహకారంతో ముందుకు
- కలెక్టర్ వి.విజయ్‌రామరాజు

మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వం ప్రజల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు తీసుకెళ్తోందని కలెక్టర్ విజయరామరాజు అన్నారు. గురువారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందేశాన్ని వినిపించారు. జిల్లాలో వర్షాలు పుష్కలంగా కురిశాయని పేర్కొన్నారు. మూడు సంవత్సరాలుగా గండికోట ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యం మేరకు 26.85 టిఎంసిల నీటిని నిల్వ చేసు కుంటున్నామని చెప్పారు. కృష్ణా నది వరద నీటిని తీసుకురావడానికి రూ.604.80 కోట్లు ప్రభుత్వం విడుదల చేసి ందని తెలి పారు. జిల్లాలో 11 ప్రాజెక్టులలో గరిష్టస్థాయి 77.283 టిఎంసిలకు గాను ప్రస్తుతం 50.967 టిఎంసిల నీటిని నిల్వ చేసుకు న్నామన్నారు. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు ప్రభుత్వం అనేక పథకాలను అందిస్తుందని పేర్కొన్నారు. 2022 -23 సం వత్సరానికి ఖరీఫ్ సీజన్ 1,72, 511 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి 2,33 ,537 ఎకరాలలోనూ, రబీ సీజన్‌లో 3,72,656 ఎకరాల విస్తీర్ణానికి గాను ఇప్పటి వరకు 2,47,373 ఎకరాలలో వివిధ పంటలను సాగు చేశారని చెప్పారు. రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ క్రింద పెట్టుబడి సాయంగా 2022-23 ఏడాదికి లక్ష్యా 1,98,076 మంది రైతు కుటుంబాలకు రూ.192.96 కోట్లు రూపాలయను రెండు విడతలుగా అందిం చామన్నారు. జిల్లాలో 25 రకాల ఉద్యాన పంటలు పండిస్తూ 13.99 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి సాధిం చడంతో పాటు అరటి బత్తాయి, నిమ్మ బొప్పాయి, మామిడి, కర్బూజా, పూలు, పసుపు, ఉల్లి, టమోటా, కూర గాయల పంటలకు రైతన్నలను ప్రోత్సహించేలా ప్రభు త్వం రాయితీ ఇస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.12.60 కోట్లతో మేర ఆర్థిక ప్రణాళికలతో ఉద్యాన రైతులకు చేయూ తని వ్వడానికి, వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ. 2.35 కోట్లు ఖర్చు చేయ డానికి లక్ష్యంగా నిర్ధే శించుకున్నామని చెప్పారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం ద్వారా వాలంటీర్లు ఇంటి వద్దనే పెన్షన్ అం దిస్తున్నారని తెలిపారు. వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చెందిన 45-60 సంవత్సరా మధ్య వయసు ఉన్న మహిళల జీవనోపాధికి మూడు విడతలలో 92,191 మంది మహిళలకు రూ.470.67 కోట్లు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించేందుకు శాయ శక్తుల కృషి చేస్తున్న డిప్యూటీ సిఎం,జడ్‌పి చైర్మన్, మేయర్, అధికారులు అందిస్తున్న సహాయ సహకాలకు అభినందనలు తెలిపారు. శాంతి భద్రతలను నిరంతరం కాపాడుతున్న ఎస్‌సి,పోలీస్ సిబ్బంది, న్యాయ వ్యవస్త ద్వారా సత్వర న్యాయం అందేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గణతంత్ర వేడుకలు సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబ సభ్యులను కలెక్టర్ సత్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శకటాలను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. స్టాల్స్‌ను పరిశీ లించారు. లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఉత్తమ సేవకు అందించిన వారికి ప్రశంసా పత్రం అందజేశారు.

జెండా వందనం చేస్తున్న కలెక్టర్ , ఎస్‌పి

విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

విన్యాసాలు చేస్తున్న విద్యార్థినులు

జంపింగ్ చేస్తున్న శునకం

ఎడ్ల బండిపై ప్రదర్శనగా వస్తున్న పశుసందర్ధక శాఖ అధికారి

ట్రాక్టర్‌పై ప్రదర్శనగా వస్తున్న మహిళా అధికారులు

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న జిఎన్ఎస్ఎస్ అధికారి మల్లికార్జునరెడ్డి

ప్రశంసా పత్రం అందుకుంటున్న రిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ ఎ. డాక్టర్ సురేఖ

ప్రశంసా పత్రం అందుకుంటున్న ఆర్‌డిఒ ధర్మచంద్రారెడ్డి

ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎపిఎంఐసిడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.బి.సురేంద్రనాథ్‌రెడ్డి

ప్రశంసా పత్రం అందుకుంటున్న డిసిహెచ్ఎస్ కో - ఆర్డినేటర్ వై. హిమదేవి

ప్రశంసా పత్రం అందుకుంటున్న డిఎంహెచ్ఓ కె. నాగరాజు

ప్రశంసా పత్రం అందుకుంటున్న ఉపాధి కల్పనా అధికారి దీప్తి

ప్రశంసా పత్రం అందుకుంటున్న డిపిఒ ప్రభాకర్‌రెడ్డి

ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఎస్ఎ పిఒ ఎ. ప్రభాకర్‌రెడ్డి

ప్రశంసా పత్రం అందుకుంటున్న రిమ్స్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్‌సి కార్పొరేషన్ ఇడి వెంకటసుబ్బయ్య

ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యుత్ ఎస్ఇ మునిశంకరయ్య

ప్రశంసా పత్రం అందుకుంటున్న వికలాంగుల శాఖ ఎడి క్రిష్ణకిశోర్

రాష్ట్ర స్థాయి అవార్డు అందుకుంటున్న గ్రామ వ్యవసాయ సహాయకుడు వినోద్‌కుమార్

ప్రశంసా పత్రం అందుకుంటున్న జమ్మలమడుగు కమిషనర్ వెంకట్రామి రెడ్డి

ప్రశంసా పత్రం అందుకుంటున్న ప్రొద్దుటూరు ఇఇ శ్రీనివాసులరెడ్డి

ప్రశంసా పత్రం అందుకుంటున్న వేంపల్లె సిఐ వెంకటేశ్వర్లు

ప్రశంసా పత్రం అందుకుంటున్న రిమ్స్ అధికారులు, సిబ్బంది

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

- ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్
- కడపకు చేరుకున్న యువజన, విద్యార్థి సంఘాలు, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి సమరయాత్ర 2.0

సమావేశంలో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన హామీల అమలు, కడప జిల్లాకు ఉక్కు పరిశ్రమ ఇవ్వకుండా నమ్మక ద్రోహం చేస్తోందని ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ విమర్శించారు. గురువారం యువజన, విద్యార్థి సంఘాలు, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి చేపట్టిన సమర యాత్ర 2.0 కడపకు చేరుకుంది. మరియాపురం సెయింట్ జోసఫ్ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులతో సమావేశమయ్యారు. దీనికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుపతి బహిరంగ సభలో మోడీ ఎపికి ప్రత్యేక హోదా 5 కాదు 10 సంవత్సరాలు ఇస్తానని చెప్పారన్నారు. హామీ ఇచ్చి ఎనిమిదిన్నర సంవత్సరమైందని తెలిపారు. ఇంతవరకు హామీల ఊసే ఎత్తకపోవడం దారుణమని చెప్పారు. సమర యాత్ర యువతకు ఉద్యోగ, ఉపాధి కోసం చేపట్టామన్నారు. రాజకీయనాయకులు వారి స్వలాభం కోసం, పదవుల కోసం రాష్ట్ర, యువత ప్రయోజనాలు తాకట్టుపెడతామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం ఉందని మెకాన్ సంస్థ స్పష్టంగా చెప్పిందని పేర్కొన్నారు. ఉపాధిలేక నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కుగా పోరడతామని తెలిపారు. 11 కేంద్ర విశ్వవిద్యాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా విభజన హామీలు సాధించే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాలు కల్పించడకుండా ద్రోహం చేస్తున్నామని విమర్శించారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు సాధన ఐక్యవేదిక అధ్యక్షులు బి.నారాయణ మాట్లాడుతూ ఉక్కు పోరాటంలో విద్యార్థులు భాగస్వాములయ్యారని తెలిపారు. బంద్ నిర్వహించామని పేర్కొన్నారు. ఏచూరిలాంటి పెద్ద నాయకులు భాగస్వాములయ్యారని చెప్పారు. ఈ నాటికీ బడ్జెట్ మంజూరు చేయలేదని విమర్శించారు. టిడిపి, వైసిపి నాయకులు సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పర్రమ ఏర్పాటుపై ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రయివేట్ వారు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు రావని పేర్కొన్నారు. చంద్రబాబు, జగన్ శంకుస్థాపనలు చేయడం తప్ప ప్రారంభించిందిలేదని తెలిపారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, నాయకులు అంకన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.ఆర్.నాయక్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, గంగాసురేష్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు.

ఐక్యత చాటుతున్న నాయకులు

చెక్కును అందజేస్తున్న కలెక్టర్, ఎంపీ

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

ప్రజాశక్తి - కడప

ఉన్నత ఆశయంతో అత్యున్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సంయుక్తంగా విద్యార్థులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీసీ హాలులో 'మౌరీ టెక్ ఫౌండేషన్' సౌజన్యంతో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో విద్యను అభ్యసిస్తున్న 43 మంది ఎస్‌సి, ఎస్‌టి స్పాన్సర్డ్ విద్యార్థుల చదువు కోసం అందించిన రూ.60 లక్షల మెగా చెక్కును కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎంపీ అవినాష్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబుతో కలిసి విద్యార్థుల తల్లిదండుల సమక్షంలో వైస్ ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్‌పబ్లిక్ స్కూలులో ఎస్‌సి, ఎస్టఇ స్పాన్సర్డ్ విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాలని. విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎస్ఆర్ స్కీమ్ ద్వారా నిధులు మంజూరు చేశామని చెప్పారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపిన కడప ఎంపీ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజే స్తున్నా మన్నారు. విశాఖపట్నం లోని 'మౌరీ టెక్ ఫౌండేషన్' సంస్థ వారి ద్వారా ఫేజ్- 2 కింద మొత్తం 43 మంది విద్యార్థులకు నగదును హెచ్ పీ యస్ పాఠశాలకు చెల్లించామని చెప్పారు. .నిత్యం ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ పిల్లల భవిష్యత్తు రీత్యా మౌరీ ఫౌండేషన్ సహకారంతో పిల్లల ఫీజులు ప్రభుత్వం తరుపున చెల్లించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థుల ఫీజులకు సంబంధించి తల్లిదండ్రులు సమస్యను తెలియజేసినప్పుడు 10 వ తరగతి వరకు పిల్లలపై ఎలాంటి భారం పడకుండా ప్రభుత్వం చూసుకుంటుందని వారికి హామీ ఇచ్చామని చెప్పారు. అన్ని విధాలా సంహకరించిన జిల్లా కలెక్టర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జేసీ సాయి కాంత్ వర్మ, ట్రైని కలెక్టర్ రాహుల్ మీనా , డిఆర్ఓ గంగాధర్ గౌడ్,హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస మూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి జయప్రకాష్, మౌరీ ఫౌండేషన్ సంస్థ సభ్యులు,నగర కార్పొరేటర్లు, విద్యార్థులు వారి తలిదండ్రులు పాల్గొన్నారు

'ఖున్ కా రిష్తా' ఆధ్వర్యంలో రక్తదానం

కడప అర్బన్ : కడప నగర బృహద బ్యాంక్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఖున్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యం.తారిఖ్ అలీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా స్టేప్ ఆఫీస్ మేనేజర్ సుబ్బారాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ రక్తదాన శిబిరంలో 25 మంది యువకులు రక్తదానం చేసి రోగులకు తమ వంతు సహాయ సహకారాలు అందిం చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఖున్ కా రిష్టా ఛైర్మెన్ యం.తారిఖ్ అలీ మాట్లాడుతూ రక్తదాన శిబిరం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖూన్ కా రిష్టా చైర్మన్ యం.తారిఖ్‌అలీ, మౌలానా ఇద్రిస్, సంఘ సేవకుడు జహీరుద్దీన్, బృహద బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నిషన్స్ శ్యామ్, సన్నీ, బెనర్జీ, సంతోష్, ఖున్ కా రిష్టా సభ్యులు జీలాన్, రక్తదాతలు పాల్గొన్నారు.

రక్తదానంచేస్తున్న యువకుడు

హామీలను విస్మరించిన మోడీ ప్రభుత్వం

- ఐటిఐ సర్కిల్ గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేసిన రైతు సంఘాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

నిరసన తెలియజేస్తున్న రైతు సంఘం నాయకులు

ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం రాత పూర్వక ఇచ్చిన హామీ లను అమలు చేయ డంలో విస్మరిం చిందని అఖిలపక్ష రైతు సంఘాల జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు దస్తగిరి రెడ్డి, ఈశ్వరయ్య, గోపాలకృష్ణయ్య, సుబ్బారెడ్డి విమర్శించారు కేంద్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ఐటిఐ సర్కిల్ గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతాంగాన్ని మోసగించిందని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి సి2+50 శాతం ఫార్ములా ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మద్దతు ధరలు రైతులకు అందేలా మద్దతు ధరల గ్యారెంటీ చట్టం వెంటనే తేవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలకు చట్టబద్ధత లేక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రైతులు వ్యవసాయ నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తున్న కేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పంట రుణాలు ఎందుకు లేదని ప్రశ్నించారు. కేరళ తరహాలో రైతు రుణ విమోచన చట్టం తీసుకువచ్చి రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని కోరారు. కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లు మీటర్లు బిగింపు ఆపాలన్నారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో అమరులైన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఆందోళన పోరాటానికి సిఐటియు కడప జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు రెడ్డి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు శంకర్ రెడ్డి, సిద్దయ్య, పాపిరెడ్డి, మనోహర్ రెడ్డి, జయన్న, బాబు, శివారెడ్డి, పుల్లయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు అవమానం శోచనీయం

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

74 వ గణతంత్ర వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు అవమానం జరిగిందని మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరుమామిళ్ల ఎంపీడీవో ప్రాంగణంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ చిత్రపటం లేకుండా వేడుకలు నిర్వహించడం అంబేద్కర్‌కు అవమానమేనని తెలిపారు. రాజ్యాంగాన్ని అమలు చేసుకునే రోజైన గణతంత్ర దినోత్సవం రోజు అంబేద్కర్ చిత్రపటం లేకుండా వేడుకలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ముత్యాల ప్రసాద్ పేర్కొన్నారు.

మాతృభాషపై మమకారాన్ని పెంచుకోవాలి

అరసం సాహిత్య పోటీల్లో ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్

మాతృభాషపై మమకారాన్ని పెంచుకొని రచన సాహిత్యం వైపు వెళ్లేందుకు బాల్య దశలో ఇలాంటి వేదికలు ఉపయుక్తం అవుతాయని యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల శాఖ ఆచార్యులు, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు మూల మల్లికార్జునరెడ్డి తెలిపారు. జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ్వర్యంలో విద్యార్థులకు 'కథ , పద్య పఠనం , కవిత్వ రచన' పై పోటీలు సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జ్ఞాన విస్తృతికి, మాతృ భాష పై పట్టుకు, భావవ్యక్తీకరణకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. పద్యాలు, కవిత్వం గురించి ప్రాథమిక సూత్రాలను వివరించారు. అభ్యుదయ రచయితల సంఘం సభ్యులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు, మానవ హక్కుల భద్రతకు, వివక్షలు లేని సమాజ నిర్మాణానికి అవసరమైన విలువలను బోధించే సాహిత్య రచనలవైపు కవులను, రచయితలను, యువతను మళ్ళించడానికి అరసం కృషి చేస్తోందన్నారు. జిల్లా అధ్యక్షులు ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి మార్గదర్శకం మేరకు విద్యార్థులకు పోటీలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సి పి బ్రౌన్ గ్రంథాలయ సహాయ పరిశోధకులు డా. చింతకుంట శివారెడ్డి న్యాయ నిర్ణేత డాక్టర్ వెల్లాల వెంకటేశ్వర చారి, యువ కథా రచయిత షేక్ షబ్బీర్ హుస్సేన్ వైవీయూ అధ్యాపకులు బాలవికాస్, సాయి విజ్ఞాన్ , విద్యా మందిర్ , శాంతినికేతన్, నజ్మల్ అమీన్ పాఠశాలలు, రామనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల , వికాస్ పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలల, ప్రొద్దుటూరు వాగ్దేవి పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జెండా వందనం చేస్తున్న రిమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జనగణమన గీతం పాడి వందేమాతరం గేయం పల్లవించారు. మహనీయులను మరో సారి గుర్తుచేసుకున్నారు. వారు చూపిన బాటలో నడుస్తామని ప్రతినబూనారు. ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాలు, విద్యా, స్వచ్ఛంద సంస్థలతో త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. ఆ ప్రాంతంలో సాంస్కృతిక సందడి నెలకొంది. విద్యార్థులు దేశ భక్తి గీతాలను నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. పలు రకాల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

ప్రొద్దుటూరు : గణతంత్రదినోత్సవ వేడుకలను గురువారం పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు ఘనంగా నిర్వహించాయి. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి, చైర్‌పర్సన్ లక్ష్మిదేవి, కమిషనర్ వెంకటరమణ జెండా వందనం స్వీకరించి ప్రసంగించారు. టిడిపి నాయకులు ముక్తియార్ తన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్, నాయకులుపాల్గొన్నారు. ప్రొద్దుటూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బసిరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సిఐలు రాజారెడ్డి, ఇబ్రహీం, యుగంధర్ జెండా వందనం స్వీకరించారు. పాత్రికేయులు పరస్పరం జాతీయ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **చక్రాయపేట :** మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ఎంపిడిఒ శివారెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ, మండల వైసిపి కన్వీనర్ ఓబుల్‌రెడ్డి జెండా ఎగురువేశారు. **జమ్మలమడుగు :** అభివద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, విద్యుత్, గ్రంథాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైస్ చైర్మన్లు పోరెడ్డి రామలక్ష్మమ్మ, మంగదొడ్డి సింగరయ్య, పట్టణ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా, కౌన్సిలర్లు, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రఫిక్‌బాషా, సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. **వేంపల్లె :** మండలంలోని ఆయా ప్రాంతాల్లో గురువారం గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మార్కస్ మసీదుకు చెందిన దారుల్ ఉల్మ మదారసాలో మసీదు కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్, బిఎస్ షేక్షావల్లి జాతీయ జెండాను ఎగురవేశారు. ఉర్దూ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ హబీబుల్లా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ యోగాంజీనేయులు జాతీయ జెండాను ఎగుర వేయగా.. పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, ఎంపిడిఒ కార్యాలయంలో మల్లికార్జునరెడ్డి, పోలీసుస్టేషన్‌లో సిఐ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, బిస్మిల్లా మసీదు ఆవరణలో మాజీ జడ్‌పిటిసి షబ్బీర్ వలి, ఆయా పాఠశాలల్లో కరస్పాండెంట్లు విద్యార్థులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్‌సి మండల కన్వీనర్ వెంకటయ్య, ఈశ్వరయ్య, పూల అల్లాబక్ష్, ఆమ్‌అద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా ఘనంగా నివాళులర్పించారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో గురువారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 50 అడుగుల జాతీయ పతాకాన్ని ఎన్‌సిసి సంప్రదాయంతో వేడుకగా ర్యాలీ నిర్వహించి, కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సిసి సిటిఒ గౌరీశంకర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు బసిరెడ్డి రమణారెడ్డి, ప్రింట్‌అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐలు రాజారెడ్డి, ఇబ్రహీం, యుగంధర్, ఎస్ఐలు రెడ్డి సురేష్, మహేందర్, భాస్కర్ పాల్గొన్నారు. కొత్తపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచు శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మైదుకూరు రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్‌సి రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగుడి చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జల్లి ఓబులేసు, ఎపి ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తలారి పుల్లయ్య, దళిత నాయకులు రామాపురం గురువిరెడ్డి, ఎస్‌సిఆర్‌పిఎస్ మండల గౌరవాధ్యక్షులు ఆకుమల్ల పురుషోత్తం పాల్గొన్నారు బాలబాలికల గ్రంథాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రమ్ సాహెబ్, రవిచంద్ర, శ్రీనివాసుల రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముద్దనూరు : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఆయా శాఖల అధికారులు, ప్రధానోపాధ్యాయులు జెండా వందనం చేశారు. ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచు సరళ, పోలీసుస్టేషన్‌లో సిఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ చంద్రమోహన్, ఎంపిడిఒ రమణారెడ్డి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు జెండా వందనం చేశారు. ఆయా గ్రామాల్లో సచివాలయాల వద్ద సర్పంచులు జెండా ఎగురవేసి వందనం చేశారు. **చాపాడు :** మండల పరిధిలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఎంపిపి టి.లక్ష్మమయ్య జెండా ఎగురవేసి వందనం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా వందనం చేసి జాతీయ నాయకులను గుర్తు చేసుకున్నారు. జాతీయ నాయకుల అడుగుజాడల్లో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షులు శుభకరణమ్మ, సుందరమ్మ, జడ్‌పిటిసి భర్త శాంతరాజు, ఎంఇఒ రవిశంకర్, హౌసింగ్ ఎఇ మహబూబ్‌బాషా, ఉపాధి ఎపిఒ పద్మారాణి, ఉపాధి సిబ్బంది, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. **మైలవరం :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎంపిపి చేరెడ్డి సావిత్రి, చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎరుగవేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, ఎంపిటిసిలు రామసుబ్బారెడ్డి, రామయ్య, బాలకొండయ్య, నాయకులు రాఘవరెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** మండల పరిధిలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి కార్యాలయం ఎదుట జెండా వందనం చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఎంపిటిసిలు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ నాగేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవవేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ జాతీయ జండా ఎగురవేసి వందనం చేశారు. చేశారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. చిలమకూరు ప్రభుత్వ పాఠశాలలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ జాతీయ జండాకు వందనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మానవత సభ్యులు షర్ఫుద్దీన్, రాజవర్ధన్, రవి పాల్గొన్నారు. స్థానిక శ్రీ గౌతమ్ హైస్కూల్‌లో గురువారం గణతంత్ర దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు జాతీయ జెండా ఎగురవేసి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు భరతమాత, స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు 40 మీటర్ల పొడవు గల జాతీయ జెండాను డప్పు వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించారు.

పతాకావిష్కరణలో గ్రంథాలయ చైర్మన్ లింగాల ఉషారాణి

పీస్ స్కూల్లో భారతమాత వేషధారణలో విద్యార్థి

పుష్పగిరి స్కూల్లో జెండా వందనం చేస్తున్న వివేకానందరెడ్డి

ఖాజీపేట : దేశమంతటా గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహిస్తే ఖాజీపేటలో మాత్రం అధికారులు ఆ వేడుకలను మొక్కుబడిగా ముగించారు. ప్రభుత్వ శాఖల అధికారులు కొందరు మాత్రమే జెండా కార్యక్రమానికి హాజరయ్యారు. మరికొందరు ఆలస్యంగా జెండాను ఎగరవేశారు. మరికొన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్నత అధికారుల హాజరు కాకుండానే కిందిస్థాయి సిబ్బంది జెండా ఎగురవేశారు. ప్రభుత్వ అధికారుల తీరు పట్ల సామాన్యులు, దేశభక్తి పౌరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాంసం విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. అధికారులకు తెలిసినా పట్టించుకోలేదనే ఆరోపణలున్నాయి. **48 డివిజన్‌లో..**

కడప : కడప నగరం 48 డివిజన్, రామరాజుపల్లి సచివాలయం ఆధ్వర్యంలో జాతీయ జెండాను అడ్మిన్ యం. హైమవతి ఆవిష్కరించి, జండా వందనం చేశారు. కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు మస్తాన్, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్, శారద, నిర్మల మరియు వాలంటీర్ పి.రవితేజ ఇతర సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. **కాంగ్రెస్ ఆధ్వర్యంలో..** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు .పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై, జాతీయ గీతాన్ని ఆలపించారు. రాష్ట్ర నాయకులు నజీర్ అహ్మద్, వెంకట రమణారెడ్డి, అలీ ఖాన్, నాగరాజు, తిరుమలేష్, హరి పుల్ల, జిల్లానేతలు ప్రసాద్ గౌడ్, శ్యామలాదేవి, చెప్పలి పుల్లయ్య,లోకేశ్వరి, మల్లికా బేగం, సూర్యుడు, అయ్యవారయ్య, గౌస్ మోదిన్, కుమార్, హరి, పాల్గొన్నారు. **వైసిపి జిల్లా కార్యాలయంలో..** 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ ఆవిష్కరించి గౌరవ వందన చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బంగారు నాగయ్య,కార్పొరేటర్లు త్యాగరాజు, బాలస్వామి రెడ్డి,షఫీ, సుబ్బారాయుడు, డాక్టర్ సుహేల్, మహిళా నాయకురాలులు తెలుగు పులి వెంకట సుబ్బమ్మ, మరియలు,భాగ్యమ్మ పద్మావతి, వెంకటలక్ష్మి, కృష్ణవేణి, ఉమాదేవి, నారాయణమ్మ, నాయకులు మాసాపేట బాబు, గోపాలకృష్ణ,అర్జున్, ముఖ్య నాయకులు గౌరవ కార్యకర్తలు పాల్గొన్నారు. **బాలవికాస్‌లో..** కడప నగరంలోని బాలవికాస్ ఉన్నత పాఠశాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ సుబ్బరాయుడు, డైరెక్టర్ గంగాయలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ లు లక్ష్మిరెడ్డి, రేవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. **పవన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో..** స్థానిక అక్కయ్య పల్లి లోని పవన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను స్కూల్ కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. **చింత కొమ్మదిన్నె :** మండల కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో, సచివాలయాల్లో జాతీయ జెండా ఎగరవేశారు. విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు కార్యక్రమంలో తహశీల్దార్ గంగయ్య, ఎంపిడిఒ రవికుమార్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో, సిఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ అరుణ్‌రెడ్డి, ఊటుకూరు కెవికె సమన్వయకర్త వీరయ్య, అన్నమాచారి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, భారత్ మహిళ పాలిటెక్నిక్ కళాశాల చైర్మన్ ఫరూక్ అహ్మద్ జాతీయ జెండాను ఎగరవేశారు. **ఒంటిమిట్ట :** మండలంలోని మాధవరం-1 పంచాయతీల్లో చైతన్య హ్యాపీ కిడ్స్ పాఠశాలలో కరస్పాండెంట్ కె.అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శంకరయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు శివకుమారి, ఏవో శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ సాయి పాఠశాల, శ్రీ నలంద పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సాయి పాఠశాలలో కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య , ప్రధానోపాధ్యాయులు రేవతి దేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ నలంద పాఠశాలకు సంబంధించి కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో తమ విద్యార్థులకు వేషధారణ వేసి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. **లింగాల :** మండలంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా రెపరెపలాడింది. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అమృత జాతీయ జెండాను ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శేషారెడి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రిషికేశ్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామ సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వ్యవసాయ, మహిళా శక్తి భవన్, ఐటిఐ, జూనియర్ కళాశాల్లో వేడుకలు నిర్వహించారు. **పులివెందుల రూరల్ :** గణతంత్ర దినోత్సవం వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పురపాలక కార్యాలయంలో పురపాలక ఇన్‌ఛార్జి మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్లు, పురపాలక సిబ్బంది జెండాను ఎగరవేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో బ్రహ్మానందరెడ్డి, దేవాలయాల మాజీ చైర్మన్ ఏర్వా వెంకటసుబ్బయ్య, రాచమల్లు రవిశంకర్ రెడ్డి జెండా వందనం చేశారు. అర్బన్ సిఐ రాజు ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఎగరవేశారు.

జమ్మలమడుగు : జెండా ఆవిష్కరణలో చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వేంపల్లె : మాట్లాడుతున్న మౌలానా అబుబకర్

గురుకుల విద్యాపీఠ్‌లో మాట్లాడుతున్న కరస్పాండెంట్

కెఎస్‌ఆర్‌ఎం కళాశాలలో గణతంత్ర వేడుకలు

వికాస్ స్కూల్‌లో జెండావందనం చేస్తున్నవికాస్ హరికృష్ణ

ఆల్‌షిఫా కేంద్రంలో జెండా వందనం చేస్తున్న రఫీ

జెండాను ఆవిష్కరిస్తున్న తొగట వీరక్షత్రియ సంఘం నాయకులు

కెవికెలో జెండా వందనం చేస్తున్న అధికారులు

ఎర్రగుంట్ల : 40 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

యువత భవితకు లోకేష్ మార్గదర్శి

ప్రజాశక్తి - వేముల

రాష్ట్ర యువత భవితకు నారా లోకేష్ సరికొత్త మార్గదర్శి అని టిడిపి ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి తెలిపారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు శుక్రవారం ప్రారంభం కానున్న లోకేష్ పాదయాత్ర దిగ్విజయం కావాలని వేముల గ్రామ కమిటీ అధ్యక్షుడు కూనపూరి రాములు కుమారుడు నాగేంద్ర గుట్టమీద ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేర్ల పార్థసారథిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య, మాజీ ఎంపిపి ఓబయ్య, పార్లమెంట్ కార్యదర్శి ఓబుళరెడ్డి యాదవ్, మాజీ సర్పంచు నాగేశ్వరమ్మ దంపతులు, కొత్తపల్లి రమణారెడ్డి, గొందిపల్లె నాగభూషణం రెడ్డి(చంటి), సోమశేఖర్‌రెడ్డి, అన్నారెడ్డి శ్రీనివాసుల రెడ్డి, వెంకటేష్, ప్రకాష్, హరీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బసవేశ్వర ఆలయానికి బెంచీలు వితరణ

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని బొందలకుంట గ్రామంలో అత్యంత పురాతనమైన బసవేశ్వరస్వామి ఆలయానికి ఎంపీ సిఎం రమేష్‌నాయుడు సిమెంటు బెంచీలు వితరణ చేశారు. ఆ మేరకు ఆలయ అర్చకులు అనిల్‌స్వామి గురువారం మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఎంపీ నిధుల నుంచి రూ.70 వేలు విలువ చేసే 8 బెంచీలు వితరణ చేశారన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. దాతకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KADAPA

O.S.No.692/2021

Kaveti Lakshmi Devi @ Lakshmamma w/o Venkata Subbanna, Housewife, aged about 60 years, Residing at D.no. 41/134-6, Bharatibar Lane, Sankarapuram, Kadapa.

...plaintiff

Versus

Sombattala Jayanna S/o Gangaiah, Working as Driver (406167) in APSRTC, Kadapa Depot, D.No. 38/97, Rama Krishna Nagar, Kadapa Town, Kadapa.

... Defendant

NOTICE TO THE DEFENDANT

Whereas the above plaintiff filed the above suit against you for recovery of amount due. If the defendant got any objections he has to appear before the Hon'bel court at 10:30 AM on **27/1/2023** failing which the matter will be decided Ex-Parte.

Advocate for the Plaintiff

K. KRISHNA MURTHY,B.A., B.L., ADVOCATE, KADAPA.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KADAPA

O.S.No.974/2021

B. Venkata subba reddy S/o. Venkata subba reddy , aged about 36 years, D.no. 39/1-376, Surendra Nagar, Badvel.

...plaintiff

Versus

Bopathi Venkata Ramana S/o Lakshmi Reddy, aged about Years residing at D.No. 39/437, Vivekananda Nagar, Kadapa

... Defendant

NOTICE TO THE DEFENDANT

Whereas the above plaintiff filed the above suit against you for recovery of amount due. If the defendant got any objections he has to appear before the Hon'bel court at 10:30 AM on **27/1/2023** failing which the matter will be decided Ex-Parte.

Advocate for the Plaintiff

K. KRISHNA MURTHY,B.A., B.L., ADVOCATE, KADAPA.

మళ్లీ వాహనాలకు నిప్పు..

- హడలిపోతున్న యజమానులు

కారుకు నిప్పు పెట్టడంతో పరిశీలిస్తున్న యజమాని

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలో ఆరుబయట పార్కింగ్ చేసిన వాహనాలకు గుర్తు తెలియని దుండుగులు నిప్పుపెట్టడం మళ్లీ మొదలైంది. ఈ పరిస్థితుల్లో వాహనదారులు హడలి పోతున్నారు. వారం క్రితం వరుసగా నాలుగు మోటర్ బైకు లను, కారుకు నిప్పు పెట్టారు. ఈ సంఘటనను మరువక ముందే మళ్లీ తిరుమల థియేటర్ వద్ద మహమ్మద్ రఫి అనే వ్యక్తి పార్కింగ్ చేసిన కొత్త కారుకు గురువారం తెల్లవారు జామున నిప్పు పెట్టారు. కారుపై పెట్రోల్ పోసి అంటించారు. నిప్పు పెడుతున్న సంఘటనను చూసి ఓ మహిళ కేకలు వేయ డంతో కారు కాలకుండా అప్రమత్తమయ్యారు. దుండుగులు పరారైనట్లు ఆ ప్రాంత వాసులు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ రఫి తన అత్త మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో కలిసి కారులో వేంపల్లెకు వచ్చారు. కారు నాలుగు రోజుల క్రితమే డెలివరీ అయిందని రఫి తెలిపారు. మంట పెట్టిన వెంటనే చూడడంతో చిన్న డ్యామేజ్ మాత్రమే అయిందని బాధితుడు పేర్కొన్నాడు. వరుస ఘటనలపై పోలీసులు నిఘా పెట్టి ఒక మానసిక రోగిని అనుమానించి మానసిక ఆసుపత్రికి తరలించారు. కొద్ది రోజులు మౌనంగా ఉన్న గుర్తు తెలియని దుండగులు మళ్లీ వాహనాలకు నిప్పు పెట్టడం మొదలు పెట్టారు. అసలు నిందితులను పట్టుకోవాలని పలువురు పోలీసులను కోరుతున్నారు. వాహనాలకు నిప్పు పెట్టే సంఘటనలు పోలీసులకు సవాల్‌గా మారింది.

ఆటో బోల్తా : పలువురికి గాయాలు

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలోని పెద్ద పసుపుల గ్రామానికి చెందిన పలువురు మహిళలు రాజుపాలెం మండలం వెల్లాల సంజీవ రాయుడు స్వామి దేవస్థానంలో వివాహ వేడుకకు ఆటోలో వెళుతుండగా అదుపుతప్పి శనగ పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పలువురు మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదానికి అతివేగమే కారణమని మహిళలు తెలిపారు. శనగ పైరు కోతలు మొదలెట్టినందున పరిమితికి మించి కూలీలను ఆటోలో ఎక్కించుకొని వస్తుం టారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ఇలాంటి ప్రమాదాలకు గురిచేస్తున్నారనే విమ ర్శలున్నాయి. అధికారులు చూసీ చూడనట్లు వెళ్లిపోతున్నారే తప్ప ఆటో డ్రైవర్లను పిలిపించి పరిమితికి మించి కూలీలను ఎక్కించుకొని వెళ్లే వారిని హెచ్చరించిన దాఖల్లాల్లేవని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

జాతి జీవనగతికి అద్దం పట్టిన కవి వేమన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

జాతి జీవనగతికి అద్దం పట్టిన కవి వేమన అని వేమన సేవాసమితి గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పద్యపఠన పోటలో విజేతలు యతీశ్వర్, ప్రతీష్‌రెడ్డికి గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి సమాజ స్థితిగతులను వడపోసి వేమన చెప్పిన పద్యాలు నేటి సమాజం జీవన స్థితిగతులకు అద్దం పట్టడం ఆశ్వర్య కరమన్నారు. వేమన పద్యాలు నేటి బాలలు కంఠస్తం చేసి వాటి తాత్పర్యాన్ని మననం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంకాల్ కొండయ్య, ఉపాధ్యాయులు గజ్జల వెంకటేశ్వరరెడ్డి, కంచర్ల విజయమోహన్‌రెడ్డి, సమితి కార్యవర్గ సభ్యులు భూతూరి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

రక్తదానానికి యువత ముందుకు రావాలి

పులివెందుల రూరల్ : రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్యశ్రీ సూచించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక యువకులు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో పెద్దకుడాల ఆదినారాయణరెడ్డి స్నేహితులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తనిధి సిబ్బంది అన్నమ్మల్, జయశ్రీ, సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపీ

ప్రజాశక్తి - వేంపల్లె

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని తాటిమాకులపల్లెలో ఆయన పర్యటించారు. గ్రామ సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. తమకు ఇంటి స్థలాలివ్వాలని జర్నలిస్టులు ఎంపీని కోరారు. స్పందించిన ఆయన స్థలాలు గుర్తించి, పట్టాలను పంపిణీ చేయాలని ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచు ప్రసాద్‌రెడ్డి, ఉత్తయ్య, షాదీఖానా చైర్మన్ షేక్షావల్లి, టైల్స్ మౌలా, ముత్యాల ఆంజనేయులు, వైసిపి నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

వేదోక్తంగా అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో గురువారం అక్షరాభ్యాస కార్యక్రమం, గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వి.లోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రణాళిక చాలా అవసరమన్నారు. తద్వారా ఎంత కష్టమైన పనినైనా చాలా తేలికగా చేయగలుగుతారని తెలిపారు. పాఠశాల ప్రెసిడెంట్ డాక్టర వి.జయచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా కూడా మన దేశాన్ని పాలించుకోవడానికి సరైన పాలనా విధానం అవసరమని భావించి అంబేద్కర్, బాబు రాజేంద్ర ప్రసాద్ వంటి ఎందరో ప్రముఖులు వివిధ దేశాల రాజ్యాంగాలు పరిశీలించి, పరిశోధించి మన దేశ పరిస్థితులకు అవసరమైన రీతిలో ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని తయారు చేశారన్నారు. దేశ భవితకు రాజ్యాంగం ఒక ఊతమన్నారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. దాదాపు 50 మంది తల్లిదండ్రులు తమ చిన్నారులకు వేద పండితుల మధ్య అక్షరాభ్యాసం చేయించడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యం.కె.రాధా నాయర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : వసంత పంచమి రోజును పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ పూజిత ఇంగ్లీషు మీడియం, టి.కె.ఆర్ జీవనజ్యోతి, సాయి ప్లేస్కూల్, సాయి స్లేట్‌స్కూల్, సరస్వతి విద్యా మందిరంలో గురువారం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో దాదాపు 150 మంది పిల్లలకు పండితులచే అక్షర రూపం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు రామమోహన్‌రెడ్డి, గురుదేవ్ రామిరెడ్డి, చంద్రరెడ్డి, ఉషారాణి పాల్గొన్నారు. టి.కె.ఆర్ జీవన జ్యోతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.చిన్న గురుశేఖర్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.